ఫస్టియర్ 67.4%, సెకండియర్‌లో 50.82% పాస్

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల విడుదల

హైదరాబాద్, జూన్ 16 (నమస్తే తెలంగాణ) : ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదల య్యాయి. సోమవారం నాంపల్లిలోని ఇంటర్‌బోర్డు కార్యాలయంలో విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా ఫలితాలు విడుదల చేశారు. ఈ సారి ఫస్టియర్‌లో 67.4%, సెకండియర్‌లో 50.82% ఉత్తీర్ణత నమోదయ్యింది. రెగ్యులర్ ఫలితాల తరహాలో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీలోనూ అమ్మాయిలే సత్తాచాటారు. ఫస్టియర్‌లో బాలికలు 73.88%, బాలురు 61.75% పాసయ్యారు. ఇక సెకండియర్‌లో బాలికలు 54.47%, బాలురు 48.54% ఉత్తీర్ణత సాధించారు. మే 22 నుంచి 29 వరకు ఇంటర్ అడ్వాన్స్‌డ్ పరీక్షలు నిర్వహించగా, 4,13,880 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ నెల 23 వరకు రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు అవకాశం ఇచ్చారు. ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణఆదిత్య, పరీక్షల విభాగం కంట్రోలర్ జయప్రదా బాయి, తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన ఉత్తీర్ణతశాతం

ఈ సారి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీలో ఉత్తీర్ణత పెరిగింది. ఫస్టియర్, సెకండియర్ రెండింటిలోనూ ఉత్తీర్ణతశాతం పెరగడం గమనార్హం. ఈ సారి ఫస్టియర్‌లో 67.4% ఉత్తీర్ణత నమోదయ్యింది. 2024లో 63.86%, 2023లో 62.58% విద్యార్థులు పాసయ్యారు. సెకండియర్‌లో ఈ సారి 50.82% పాసైతే. 2024లో 43.77%, 2023లో 46.06% పాసయ్యారు. కోర్సులవారీగా తీసుకుంటే ఎంపీసీలోనే అత్యధికులు పాసయ్యారు. ఫస్టియర్ ఎంపీసీలో 78.26%, సెకండియర్‌లో 59.06% ఉత్తీర్ణులయ్యారు. ఫస్టియర్ బైపీపీలో 71.2%, సెకండియర్‌లో 54.05% చొప్పున పాసయ్యారు. సీఈసీ తీసుకుంటే ఫస్టియర్‌లో 37.72%, సెకండియర్‌లో 38.02% చొప్పున ఉత్తీర్ణత సాధించారు.

ఫలితాల వివరాలిలా..

	ఫస్టియర్		సెకండియర్	
	అమ్మాయిలు	అబ్బాయిలు	అమ్మాయిలు	అబ్బాయిలు
పరీక్షకు హాజరైనవారు	1,16,304	1,33,054	51,975	83,132
ఉత్తీర్ణులైనవారు	85,920	82,159	28,313	40,352
ఉత్తీర్ణతశాతం	73.8	61.75	54.47	48.54

ఒక్క క్లిక్‌తో కాలేజీల సమాచారం

ఎప్‌సెట్ అభ్యర్థుల కోసం ఉన్నత విద్యామండలి చర్యలు

హైదరాబాద్, జూన్ 16 (నమస్తే తెలంగాణ) : 'ఎప్‌సెట్ ఫలితాలు రాగానే తల్లిదండ్రులు, విద్యార్థులకు ఒకటే టెన్షన్. ఏ ర్యాంకుకు.. ఏ కాలేజీలో.. ఏ కోర్సులో సీటు వస్తుంది? అని సందేహాలు ఉంటాయి. ఏ కాలేజీ మంచిది? వాటిల్లో ఫీజులెలా ఉంటాయి? ప్లేస్‌మెంట్స్ పరిస్థితేంటి? అనే అంశాలు అడ్మిషన్ తీసుకోవడంలో కీలకంగా మారుతాయి. ఇవన్నీ తెలుసుకోవడానికి చాలా శ్రమించాల్సి ఉంటుంది. ఈ సమస్యకు పరిష్కారం చూపుతూ సమాచారం మొత్తం ఒకే చోట అందించేందుకు వీలుగా ఉన్నత విద్యామండలి వెసులుబాటు చర్యలు చేపట్టింది. ఎప్‌సెట్ కౌన్సెలింగ్ వెబ్‌సైట్‌తో కాలేజీల వెబ్‌సైట్లను అనుసంధానించేలా అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. ఈ వెసులుబాటు వల్ల కాలేజీల పూర్తి సమాచారం, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం, ట్యూషన్, హాస్టల్ ఫీజులు, ప్లేస్‌మెంట్స్ హిస్టరీ, న్యాక్ గ్రేడింగ్ గురించి తెలుసుకోవచ్చని, విద్యార్థులు, తల్లిదండ్రులకు శ్రమ తప్పుతుందని విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి చెప్పారు.

గోదావరి-బనకచర్లపై ఏపీ దూకుడు

- తెలంగాణ అభ్యంతరాలు బేఖాతరు
- టీవోఆర్ కోసం కేంద్రానికి ప్రతిపాదన
- నేడు ఈఏసీ సమావేశంలో చర్చ
- ఏపీకి అనుమతులు ఇవ్వకూడదని కేంద్రానికి మంత్రి ఉత్తమ్ లేఖ

హైదరాబాద్, జూన్16 (నమస్తే తెలంగాణ): వరద జలాల మాటున గోదావరిని కొల్లగొట్టేందుకు చేపట్టిన గోదావరి-బనకచర్ల (జీబీ) లింక్ ప్రాజెక్టుపై ఏపీ ప్రభుత్వం మరింత దూకుడుగా ముందుకు సాగుతున్నది. తాజాగా ఈ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతుల మంజూరుకు సంబంధించిన టీవోఆర్ (టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్) కోసం కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని రివర్ వ్యాలీ, హైడ్రోఎలక్ట్రికల్ ప్రాజెక్టు ఎక్స్‌పర్ట్ అప్రయిజల్ కమిటీకి (ఈఏసీ) ప్రతిపాదనలను సమర్పించింది. దీనిపై మంగళవారం ఢిల్లీలో జరిగే ఈఏసీ సమావేశంలో చర్చించనున్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టాన్ని ఉల్లంఘించి, ట్రిబ్యునల్ అవార్డుకు విరుద్ధంగా, బేసిన్ రాష్ట్రాల అంగీకారం లేకుండానే ఏపీ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టును చేపడుతున్నది. పోలవరం నుంచి బనకచర్లకు రోజుకు 2 టీఎంసీల చొప్పున 200 టీఎంసీల వరద జలాలను తరలించే ఈ ప్రాజెక్టును రూ.81 వేల కోట్లతో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టుకు ఆర్థికసాయం అందించాలని కేంద్ర ఆర్థిక శాఖకు, కేంద్ర జల్‌శక్తి శాఖకు ఏపీ సీఎం చంద్రబాబు ఇప్పటికే విన్నవించడం, దానికి ప్రధాని, ఆర్థిక మంత్రి సానుకూలత వ్యక్తం చేయడం తెలిసిందే. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేయాలని కేంద్రం సూచించడంతో ఏపీ ప్రీఫీజిబులిటీ రిపోర్టు (పీఎఫ్ఆర్)ను సమర్పించింది. ఆ వెంటనే కేంద్రం హడావుడిగా ఆ పీఎఫ్ఆర్‌పై అభిప్రాయాలను తెలపాలని తెలంగాణ సహా బేసిన్‌లోని అన్ని రాష్ట్రాలకు, కృష్ణా, గోదావరి రివర్ బోర్డులకు స్పష్టం చేసింది.

పర్యావరణ అనుమతుల కోసం ఏపీ ప్రయత్నాలు

జీబీ లింక్ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులను సాధించేందుకు ఏపీ ప్రభుత్వం ముమ్మరంగా ప్రయత్నిస్తున్నది. ఏదైనా ప్రాజెక్టుకు చేపట్టేందుకు పర్యావరణ అనుమతులను సాధించాలంటే తొలుత కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖలకు దరఖాస్తు చేసుకుని, ఆ ప్రాజెక్టుకు సంబంధించిన అలైన్‌మెంట్, భూసేకరణ తదితర వివరాలను నివేదించాల్సి ఉంటుంది. దానిపై ఈఏసీ చర్చించి పర్యావరణ అనుమతుల మంజూరుకు లాంఛనంగా మార్గదర్శకాలను జారీ చేస్తుంది. కాగా, జీబీ లింక్ ప్రాజెక్టుతో తెలంగాణకు తీరని నష్టం వాటిల్లుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తున్నది. దీన్ని ఏపీ ఏమాత్రం పట్టించుకోకుండా, తెలంగాణ అభ్యంతరాలపై ఎలాంటి స్పష్టత ఇవ్వకుండా దూకుడుగా ముందుకు సాగుతుండటం, అందుకు కేంద్రం సైతం మద్దతుగా నిలుస్తుండడం గమనార్హం.

అనుమతులు ఇవ్వొద్దు: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ఏపీ ప్రభుత్వం చేపట్టిన జీబీ లింక్ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులను మంజూరు చేయవద్దని రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖల మంత్రి భూపేందర్‌యాదవ్‌కు సోమవారం లేఖ రాశారు. గోదావరి ట్రిబ్యునల్ అవార్డుకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం జీబీ లింక్ ప్రాజెక్టును చేపడుతున్నదని వివరించారు. అది పోలవరం ప్రాజెక్టు టీఏసీ అనుమతులను సైతం పూర్తిగా ఉల్లంఘిస్తున్నదని వివరించారు. ఈ ప్రాజెక్టుపై అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖకు, సీడబ్ల్యూసీకి లేఖలు రాశామని గుర్తుచేశారు. ప్రస్తుతం పర్యావరణ అనుమతుల టీవోఆర్ కోసం ఈఏసీలో చర్చించాలని నిర్ణయించడం తగదని తెలిపారు. బేసిన్ రాష్ట్రాల అంగీకారం లేకుండా చేపడుతున్న జీబీ లింక్ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులను ఇవ్వకూడదని ఆ లేఖలో కేంద్ర మంత్రిని కోరారు.

ఇరిగేషన్ అధికారులు నోరు తెరవద్దు!

సమాచారమివ్వవద్దు

ఇంజినీర్లకు సర్కారు హుకూం

హైదరాబాద్, జూన్ 16 (నమస్తే తెలంగాణ): అత్త మీద కోపం దుత్త మీద చూపిన చందంగా ఉన్నది కాంగ్రెస్ సర్కారు తీరు. పరిపాలనలో అసమర్థతను, వైఫల్యాలను ప్రతిపక్షం ఎండగడుతుంటే సమాధానం చెప్పలేక.. ఇంజినీర్లపై ఆంక్షలు విధిస్తున్నది. ఎవరితోనూ మాట్లాడవద్దు? సమాచారం ఇవ్వవద్దు అంటూ హుకూం జారీ చేస్తున్నది. ఓ పక్క ప్రభుత్వమే లీకులు ఇస్తూ మరోవైపు లీకులు ఇచ్చే అధికారులపై విచారణ జరిపిస్తామని హెచ్చరిస్తున్నది. ప్రభుత్వ తీరుపై ఇరిగేషన్‌వర్గాలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నాయి. 'గోదావరి- బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ పేరుతో ఏపీ చేస్తున్న జల దోపిడీ- కాంగ్రెస్ మౌనం' అనే అంశంపై తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు ఇటీవల ప్రత్యేక పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. బనకచర్ల లింక్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణకు వాటిల్లబోయే నష్టాన్ని వివరించారు. అదేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టు మీద సర్కారు చేస్తున్న దుష్ప్రచారంపై కూడా ప్రత్యేకంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఏర్పాటు చేశారు. వాటికి సమాధానం చెప్పని కాంగ్రెస్ పెద్దలు ఇప్పుడు సాగునీటిపారుదలశాఖలోని ఇంజినీర్లపై రుసరుసలాడటం గమనార్హం. మాజీ మంత్రికి, మీడియాకు సమాచారం ఎవరిస్తున్నారు? లేఖలను, ప్రభుత్వపర అంశాలను ఎవరు లీకు చేస్తున్నారు? అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నదని ఇంజినీర్లు వాపోతున్నారు. కొందరిపై కక్ష సాధింపు చర్యలకు దిగుతుండగా, మరికొందరిపై పార్టీ ముద్ర వేస్తూ ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఇంజినీర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంకితభావంతో పనిచేసే అనుభవజ్ఞులైన ఇంజినీర్లను సైతం అనుమానిస్తూ అవమానిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లీకులు ఎవరు ఇస్తున్నారో ఎంక్వయిరీ చేయాలని ఐబీ అధికారులను పురమాయించిందని ఇంజినీర్లు ఆరోపిస్తున్నారు. రాజకీయాలకు తమను బలిచేయడమేంటని వారు ప్రశ్నిస్తున్నారు. సచివాలయంలో మంత్రి పేశీ నుంచే సమాచారం లీకవుతున్నదని, వారిని వదిలి జలసౌధ ఇంజినీర్లను బద్నాం చేయడమేంటని నిప్పులు చెరుగుతున్నారు. ప్రభుత్వం ఇకనైనా తమ తీరును మార్చుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

'చదువుకోవాలి' సినిమాకు గద్దర్ సినీ అవార్డు

హైదరాబాద్, జూన్ 16 (నమస్తే తెలంగాణ) : సినీ అవార్డుల్లో భాగంగా 'చదువుకోవాలి' సినిమాకు గద్దర్ సినీ అవార్డు లభించింది. విద్యపై తీసిన సందేశాత్మక చిత్రానికి రాష్ట్రప్రభుత్వం అవార్డు అందజేసింది. ఈ సందర్భంగా సచివాలయ అధికారుల సంఘం అధ్యక్షుడు గంధం సురేశ్‌కుమార్ సోమవారం చిత్ర నిర్మాత, దర్శకుడు ఎం వెంకటేశ్వర్‌రావును సన్మానించారు.

సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
తారాకరామ 70 ఎంఎం ఎ/సి-కాచిగూడ | ఏషియన్ సూపర్ 70 ఎంఎం ఎ/సి- బాలాపూర్
మల్లిఖార్జున 70 ఎంఎం ఎ/సి- కూకట్‌పల్లి | కోణార్క్ 70 ఎంఎం ఎ/సి- దిల్‌సుఖ్‌నగర్
ఏషియన్ జ్యోతి 70 ఎంఎం ఎ/సి-ఆర్.సి.పురం | అలంకార్ 70 ఎంఎం ఎ/సి-లంగర్‌హౌస్
అర్జున్ 70 ఎంఎం ఎ/సి-కూకట్‌పల్లి | ముకుంద్ 70 ఎంఎం ఎ/సి-మేడ్చల్
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | టిఎన్ఆర్ - కొంపల్లి | ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | ఐనాక్స్ - బంజారాహిల్స్ | టిసీ స్క్వేర్ - ఉప్పల్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎం.పి.మాల్ - కాచిగూడ | జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి | సత్వనెక్లెస్ మాల్ - కవాడిగూడ | ఏషియన్‌రాధిక - కాప్రా
PVR గలేరియా - పంజాగుట్ట | అశోక ఎ/సి - వైజంక్షన్ | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | ఎఎంఆర్ - మౌలాలి | లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR పివిఆర్ - మూసారంబాగ్ | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | ఎఎంబి - గచ్చిబౌలి | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
PVR ఐకాన్ - హైటెక్ సిటీ | మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | షా కాంప్లెక్స్ - చింతల్
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | మీరజ్ సినిమాస్ - ఐడిఏఎల్ | టివోలి - సికింద్రాబాద్
PVR PRISM మాల్ - గచ్చిబౌలి | మీరజ్ సినిమాస్ - చందానగర్ | విజయలక్ష్మి - ఎల్‌బినగర్
లులు మాల్ - కూకట్‌పల్లి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | సినీమార్ట్ - ఆర్.సి.పురం
CCPL - మల్కాజ్‌గిరి | లక్ష్మీనరసింహ - మియాపూర్ | జెపి ఎ/సి - చందానగర్
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | స్కైమాల్ - సనత్‌నగర్
మంత్రామాల్ - అత్తాపూర్ | ప్లాటినమ్ - గచ్చిబౌలి
సుధ - శాలిబండ
వెంకటరమణ పద్మావతి-కాచిగూడ | రామకృష్ణ 70 ఎ/సి- అబిడ్స్
సాయిరంగ 70 ఎంఎం ఎ/సి-మియాపూర్ | శ్రీసాయిరాం 70 ఎ/సి- మల్కాజ్‌గిరి
బిఆర్ హైటెక్ 70 ఎంఎం ఎ/సి-మాదాపూర్ | శ్రీరాములు 70 ఎంఎం ఎ/సి- మూసాపేట్
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర 70 ఎంఎం ఎ/సి- కర్మన్‌ఘట్ | గోకుల్ 70 ఎంఎం ఎ/సి- ఎర్రగడ్డ
భుజంగ 70 ఎంఎం ఎ/సి-జీడిమెట్ల | మహాలక్ష్మి కాంప్లెక్స్-కొత్తపేట
సుష్మ 70 ఎంఎం ఎ/సి-వనస్థలిపురం | శ్రీరమణ 70 ఎంఎం ఎ/సి- అంబర్‌పేట్
విజేత 70 ఎంఎం ఎ/సి-బోరబండ | విఎల్ఎస్ శ్రీదేవి 70ఎంఎం-చిలకలగూడ
ప్రశాంత్ 70 ఎంఎం ఎ/సి-సికింద్రాబాద్ | శ్రీలక్ష్మి కళామందిర్-అల్వాల్
ఏషియన్ స్వప్న 70 ఎ/సి-కాటేదాన్ | శ్రీప్రేమ 70ఎంఎం-తుక్కుగూడ
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి-ఉప్పల్ | గణేష్ 70ఎంఎం-శంషాబాద్
వైజయంతి 70 ఎంఎం ఎ/సి-నాచారం | రాఘవేంద్ర 70ఎంఎం-బిబినగర్
SVC ఈశ్వర్ 70 ఎంఎం ఎ/సి-అత్తాపూర్ | SVC సంగీత 70 ఎంఎం ఎ/సి-ఆర్.సి.పురం
SVC శివశక్తి 70 ఎంఎం ఎ/సి-కాప్రా | SVC యాదగిరి 70 ఎంఎం ఎ/సి-సంతోష్‌నగర్
తాక్కూరి కాంప్లెక్స్ 70 ఎ/సి- ఇసిఐఎల్ | మరియు మీ అభిమాన థియేటర్లలో
సెన్షేషన్ కాంప్లెక్స్ 70 ఎ/సి- ఖైరతాబాద్ | GLOBAL CINEMAS LLP RELEASE

నేడే చూడండి



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00, 2.00, 6.00, 9.00 PM
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
భ్రమరాంబ - కూకట్‌పల్లి 7.45,11.30,2.45, 6.30,9.45PM
బిఆర్ హైటెక్-మాదాపూర్ 11.00,2.15,6.00,9.15
సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్ 8.00AM
అర్జున్ 70 - కూకట్‌పల్లి 8.00,11.30,2.30,6.30, 9.30
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00PM
తాక్కూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ-మియాపూర్ 11.00,2.00,6.00, 9.00
సుష్మ 70-వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15
స్వప్న 70ఎంఎం- కాటేదాన్ 11.00,2.00,6.00,9.00
కోణార్క్ 70- దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.30, 6.00,9.15PM
విజేత 70-బోరబండ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ 70ఎంఎం- మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
ఏషియన్ సూపర్ - బాలాపూర్ 11.00 AM, 6.00 PM
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘట్ 11.00,2.15,6.30,9.30
గణేష్ 70ఎంఎం- శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
AMB ఎఎంబి - గచ్చిబౌలి 10.30, 1.35, 4.35, 7,35, 10.35
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ 12.30 PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.30,6.15,9.30
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.40,1.30, 4.20,7.10,10.00
ఏషియన్‌రాధిక - కాప్రా 10.30,1.35,4.40,7.40,10.35
షా కాంప్లెక్స్ - చింతల్ 11.00,2.00,6.00,9.00
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.15 AM
జిపిఆర్-కూకట్‌పల్లి 10.00 AM, 4.30PM
జెపి ఎ/సి - చందానగర్ 10.25,1.20,4.15,7.20,10.20
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.35,4.30,7.40,10.35
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.20,1.15,4.15,7.25,10.25
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.35,4.35,7.30,10.35
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.45, 1.50, 4.20 PM
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 11.30,2.40,6.30,9.40
ఎంక్యూబ్-అత్తాపూర్ 10.45,1.40,4.35,7.30,10.35
MOVIETIME ప్లాటినమ్-గచ్చిబౌలి-11.00AM
సెన్షేషన్ కాంప్లెక్స్ - ఖైరతాబాద్ 11.30 AM, 2.30 PM
ఏషియన్ జ్యోతి -ఆర్.సి.పురం 11.00,2.00,6.00, 9.00
అలంకార్ 70- లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం-మల్కాజ్‌గిరి 2.30,6.30
ఏషియన్ స్వప్న -కాటేదాన్ 11.15,2.15,6.00, 9.00
విఎల్ఎస్ శ్రీదేవి -చిలకలగూడ 11.15,2.30,6.00,9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30 AM, 9.30 PM
గణేష్ 70ఎంఎం-శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
గోకుల్ఎ/సి - ఎర్రగడ్డ 11.30 AM, 9.30 PM
SVC శివశక్తి 70- కాప్రా 11.30,2.30,6.30,9.30
రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30,2.30,6.30,9.30
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.15,2.30,6.15,9.30
వైజయంతి- నాచారం 11.00,2.00,6.00,9.00
విమల్ -70-బాలానగర్- 8.00AM
SVC యాదగిరి-సంతోష్‌నగర్ 11.30 AM, 2.30 PM
శ్రీరమణ 70-అంబర్‌పేట్ 11.00,2.00,6.00, 9.00
వెంకట రమణ- కాచిగూడ-2.30PM

సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00, 2.15, 6.00, 9.15
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 11.15, 2.40, 6.20, PM | ఎఎంఆర్ - మౌలాలి 4.00 PM
ఎఎంబి - గచ్చిబౌలి 12.55, 7.05 PM | డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 5.15 PM
టిఎన్ఆర్ - కొంపల్లి 4.25 PM
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 6.55, 10.15 PM | నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి 1.45 PM

ఆర్టీసీలో తొలి మహిళా డ్రైవర్ వాంకుడోతు సరితను సన్మానిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

ఆర్టీసీలో తొలి మహిళా డ్రైవర్‌కు సత్కారం

హైదరాబాద్, జూన్ 16 (నమస్తే తెలంగాణ) : ఆర్టీసీలో తొలి మహిళా డ్రైవర్‌గా చేరిన వాంకుడోతు సరితను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం సచివాలయంలో సన్మానించారు. అవకాశాలు వస్తే మహిళలు ఏ రంగంలోనైనా రాణించగలరని ఆమె నిరూపించారని అభినందించారు. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసి, మరింత మందికి ఆదర్శంగా నిలువాలని సూచించారు. మహిళలు అవమానాలను ఎదుర్కొంటూ, అడ్డంకులను అధిగమించి విజయాలబాటలో ముందుకెళ్తున్నారని మంత్రి చెప్పారు.

'ఎక్సైజ్'లో ఆన్‌లైన్ వ్యవస్థకు అడుగులు

ఎన్ఐసీ అధికారులతో డైరెక్టర్ షాన్‌వాజ్ ఖాసీం

హైదరాబాద్, జూన్ 16 (నమస్తే తెలంగాణ): ఆన్‌లైన్ కార్యకలాపాలను అమలు చేసేందుకు చర్యలు ఎక్సైజ్‌శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానావాజ్ ఖాసీం తెలిపారు. సోమవారం ఎక్సైజ్ భవన్‌లో ఎన్ఐసీ సాంకేతిక నిపుణులు, ఎక్సైజ్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని 139 ఎక్సైజ్ స్టేషన్లలో సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎన్ఐసీ చేపట్టిన నమూనాలో పలుమార్పులు సూచించారు. తుది మార్పులతో త్వరలోనే ఎక్సైజ్‌శాఖలో సాంకేతికను తీసుకొస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఎన్ఐసీ డెరైక్టర్ శ్రీకాంత్, జాయింట్ డైరెక్టర్ నీహెచ్ శ్రీనివాసరావు, ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ప్రణవీ తదితరులు పాల్గొన్నారు.

కొత్త నవోదయాల్లో అడ్మిషన్లకు పచ్చజెండా

- రెండో విడతలో ప్రవేశాలు
- జూలై 14 నుంచే తరగతులు
- తాత్కాలిక క్యాంపస్‌లోనే క్లాసులు

నమస్తే ఎఫెక్ట్

హైదరాబాద్, జూన్ 16 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రానికి మంజూరైన ఏడు కొత్త నవోదయ విద్యాలయాలను ఈ విద్యాసంవత్సరం నుంచే ప్రారంభించాలని అధికారులు నిర్ణయించారు. రెండో విడతలో 6వ తరగతిలో విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించనున్నారు. జూలై 14 నుంచే తాత్కాలిక క్యాంపస్‌లోనే తరగతులు నడుస్తాయి. జగిత్యాల, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్ మల్కాజిగిరి, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో ఈ విద్యా సంవత్సరానికి నవోదయాల ఏర్పాటుకు కేంద్రం పచ్చజెండా ఊపింది. ఇటీవల విడుదలైన అడ్మిషన్ నోటిఫికేషన్‌లో మాత్రం ఈ విద్యాలయాల పేర్లను చేర్చలేదు. ఇప్పటికే ఉన్న 9 నవోదయాల్లోనే అడ్మిషన్లు ఇచ్చేందుకు నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఇదే విషయాన్ని 'నమస్తే తెలంగాణ' ఈ నెల 3న 'నవోదయ.. ఈ సారి అడ్మిషన్ లేదయా' శీర్షికతో ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. దీంతో నవోదయ విద్యాలయాలపై విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా సోమవారం సచివాలయంలో అత్యున్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కొత్తగా మంజూరైన నవోదయ విద్యాలయాలను ప్రారంభించే చర్చించారు. మౌలిక సదుపాయాలు, సిబ్బంది నియామకం, విద్యా ప్రణాళిక, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకోవడం వంటి అంశాలపై దృష్టిసారించారు.

మాతృభాషలో నీట్‌కు అంతంతే..

ఇంగ్లిష్‌లోనే పరీక్ష రాస్తున్న అత్యధికులు • 13 ప్రాంతీయ భాషల్లో నీట్ అయినా ఇంగ్లిష్‌పైనే మక్కువ • అన్నిభాషల్లోనూ తగ్గిన దరఖాస్తులు

హైదరాబాద్, జూన్ 16 (నమస్తే తెలంగాణ) : మాతృభాషల్లో నీట్ పరీక్షకు విద్యార్థుల నుంచి స్పందన కానరావడం లేదు. ప్రాంతీయ భాషల్లో రాసుకునే అవకాశమిచ్చినా.. విద్యార్థుల సంఖ్య అంతంత మాత్రంగానే ఉంటున్నది. అత్యధికులు ఇంగ్లిష్‌లోనే నీట్ పరీక్ష రాస్తున్నారు. 2019 నుంచి నీట్‌ను ఇంగ్లిష్, హిందీతోపాటు అస్సామీ, బెంగాళీ, గుజరాతీ, కన్నడ, మరాఠీ, మలయాళం, ఒడియా, తమిళ్, తెలుగు, ఉర్దూ భాషల్లోనూ నిర్వహిస్తున్నారు. అయితే ఈ సారి దాదాపు అన్నిభాషల్లో దరఖాస్తులు తగ్గాయి. మొత్తం 22.09లక్షల మంది దరఖాస్తు చేస్తే, అత్యధికంగా 18.22లక్షల మంది ఇంగ్లిష్‌లో నీట్ రాసేందుకు దరఖాస్తు చేసుకున్నారు. తెలుగులో నీట్ రాసేందుకు విద్యార్థులు అ